సాక్షి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

ప్రత్యేక అనుబంధం ADVERTORIAL

ఆదివారం । 1 । అక్టోబర్ । 2023



రేపటికి భరోసా... చిన్నారులతో సెల్ఫీ..



అందరివాడు ఆపద్బాంధవుడు

- ఆయనంటే పేదలకు పెద్ద భరోసా
- తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని..
- తనదైన ప్రత్యేక ముద్రతో అలుపెరగని కృషి
- ఎమ్మెల్యే వివేకానంద్ రాజకీయ ప్రస్థానం

ఆయనంటే నియోజకవర్గ ప్రజలకు పెద్ద భరోసా.. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారి సమస్యలను పరిష్కరిస్తూ.. సామాన్యుల్లో ఒకరిలా ఎమ్మెల్యే వివేకానంద్ అందరి వాడిలా పేర్కొంటారు. పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వివిధ సమస్యలపై ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తుంటారు. అలా వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను ఎంతో ఓపిగా వింటూ, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తుంటారు. ఏ బస్తీకి పాదయాత్రకు వెళ్లినా అందరినీ పేరు పేరునా పిలిచి సమస్యలపై ఆరా తీసి వాటిని పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు. అలుపెరగని కృషితో ప్రజల్లో తనదైన ప్రత్యేక ముద్రతో ముందుకెళ్తున్నారు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్. – కుత్బుల్లాపూర్



అధినాయకుడి ఆశీస్సులతో..

ఒదిగి.. అంచెలంచెలుగా ఎదిగి..

ఎమ్మెల్యే కుటుంబ, రాజకీయ నేపథ్యం ఇదీ..

కుత్బుల్లాపూర్: కేపీ వివేకానంద్ 1977 అక్టోబర్ 21న కె.ఎం.పాండు, శ్యామల దంపతులకు జన్మించారు. చింతల్‌లోని హెచ్ఎంటీ హైస్కూల్ లో ఆయన విద్య నభ్యసించారు. తండ్రి కేఎం పాండు రెండుసార్లు సర్పంచ్‌గా, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీకి మొదటి ఛైర్మన్ పని చేశారు. రాజకీయ కుటుంబం నేపథ్యంలో వివేకానంద్‌కు మొదటి నుంచీ రాజకీయాలపై మక్కువ చూపేవారు.

- ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బీటెక్ పూర్తి చేసిన వివేకానంద్.. 2000 సంవత్సరంలో క్రియాశీలక రాజకీయాల్లో చేరారు. 2014లో టీడీపీ నుంచి విజయం సాధించిన ఆయన అనంతరం టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్)లో చేరారు. 2018లో కేపీ వివేకానంద్ బీఆర్ఎస్ తరపున టికెట్ పొంది మరోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వివేకానంద్ హ్యాట్రిక్ సాధించాలని ఉవ్విళ్లూరుతున్నారు.
- యూఎస్ యంగ్ లీడర్స్ పొలిటికల్ ప్రోగ్రాంలో దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన అయిదుగురు ఎమ్మెల్యేల్లో వివేకానంద్ ఒకరు. అభివృద్ధే విజన్‌గా ముందుకు సాగుతున్న ఆయనను పుణెకు చెందిన ఛత్ర సన్సద్ సంస్థ 2014 సంవత్సరానికి గాను ఆదర్శ్ యువ విద్యాయక్ పురస్కారంతో సత్కరించింది. నిత్యం కుత్బుల్లాపూర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తూ మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించే దిశగా వివేకానంద్ పాటుపడుతున్నారు.

తండ్రి అడుగు జాడలో..

ఎమ్మెల్యే వివేకానంద్ తండ్రి కె.ఎం.పాండు కుత్బుల్లాపూర్ నియోజవర్గ రాజకీయ కురువృద్ధుడిగా పేరుగాంచారు. కుత్బుల్లాపూర్ గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో సర్పంచ్‌గా సేవలందించారు. మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన అనంతరం మొదటి మున్సిపల్ చైర్మన్‌గా గెలుపొంది ఈ ప్రాంత అభివృద్ధితో తనదైన ముద్ర వేశారు. తండ్రి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న వివేకానంద్ మొదటిసారిగా 2014లో జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. సీఎం కేసీఆర్ రెండోసారి ఆయనకు 2018లో ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడంతో గెలిచి నిలిచారు. సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతున్నారు. సామాన్యుల్లో ఒకడిలా కలిసిపోవడం ఎమ్మెల్యే వివేకానంద్ నైజం. ఇదే ఆయన్ని ప్రజలకు మరింత చేరువ చేసింది.

పేదింటి పెళ్లిళ్లకు మోడ్రన్ ఫంక్షన్ హాల్..

ఒకప్పుడు పేద ప్రజలు తమ పిల్లల వివాహాలు చేయాలంటే ఫంక్షన్ హాల్‌కు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు వెచ్చించాల్సి వచ్చేది. డెకరేషన్ ఇతర ఖర్చులు తడిసి మోపెడయ్యేవి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల ఇళ్లల్లో వివాహాది శుభకార్యాలు జరుపుకునేందుకు వారికి అందుబాటులో మోడ్రన్ ఫంక్షన్ హాళ్ల నిర్మాణానికి పూనుకుంది. ఇందులో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో 3 వేల గజాల్లో రూ.3.58 కోట్ల నిధులు వెచ్చించి జీప్లస్1 భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. విశాలమైన ప్రాంగణంలో, వంట గది, వాహనాలు పార్కు చేసేందుకు వీలుగా కల్యాణ మండపాన్ని తీర్చిదిద్దారు. కల్యాణ మండపంలో ఎవరైనా శుభకార్యం చేయాలనుకుంటే రూ.10 వేలు చెల్లిస్తే చాలు ఒకేసారి 2 వేల మందితో వేడుకను జరుపుకొనే సౌలభ్యంతో ప్రాంగణాన్ని నిర్మించారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల ప్రదాత..

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ సారథ్యంలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. సామాన్య పేద ప్రజానీకం అద్దె ఇళ్లల్లో ఉంటూ కిరాయిలు చెల్లించలేని దీనాస్థితిని ఎదుర్కొంటూ వస్తున్నారు. దీంతో పేదోలకు గూడు కల్పించాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సకల హంగులతో ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేశారు.

నెరవేరిన సొంతింటి కల

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 11 ప్రాంతాల్లో ఎమ్మెల్యే వివేకానంద్ ఆధ్వర్యంలో విశాలమైన గదులు, హాల్, కిచెన్, లిఫ్ట్, తాగునీటి వసతి తదితర ఇతర సదుపాయాలతో డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేశారు. నియోజకవర్గంలో రూ.1340 కోట్ల నిధులతో 14,820 డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించారు. ఇటీవల మంత్రులు కేటీఆర్, తలసాని వేయి మందికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫ్లాట్లను అందజేశారు. ఈనెలలో మరో వేయి మందికి డబుల్ ఇళ్లను ఇవ్వనున్నారు. పూర్తయిన 9,936 గృహాలను లబ్ధిదారులకు అందించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. 4,884 గృహాలు చివరి దశకు చేరుకున్నాయి.




కేసీఆర్ కిట్ అందజేస్తూ..



మంత్రితో కలిసి డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే



సంక్షేమం.. అభివృద్ధి రెండు కళ్లుగా...

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేదల బాగుకు పథకాల అమలు
- లక్షలాది మందికి ప్రయోజనం

దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ సీఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్నారు. ఆయన తీర్చిదిద్దిన వివిధ పథకాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో లక్షలాది మందికి ప్రయోజనం చేకూర్చాయి. ఏటా కోట్లాది రూపాయలు నేరుగా లబ్ధిదారులకు అందిస్తూ వారు మంచి జీవితం గడిపేలా చర్యలు తీసుకుంటున్నారు. – కుత్బుల్లాపూర్

ఆసరా కింద రూ.79.54 కోట్లకుపైగా..

గత ప్రభుత్వాలు అందించిన పింఛన్ డబ్బులు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఏమ్రాతం సరిపోయేవి కాదు. పైరవీలు చేయనిదే పింఛన్లు రాని పరిస్థితి. ఈ ఇబ్బందులను గ్రహించిన కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి వృద్ధులు, వితంతువులకు రూ.2,016, దివ్యాంగులకు రూ.4,016 పింఛన్లు అందిస్తున్నారు. ఈ పథకం కింద కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రతియేటా 30,572 మందికి రూ.79.54 కోట్లకుపైగా నిధులు వెచ్చిస్తున్నారు. వీరిలో వృద్ధులకు 12,779 పింఛన్లు, 11,845 మంది వితంతువులకు, 4,653 మంది దివ్యాంగులు, 1200 మంది ఒంటరి మహిళలు, 10 మంది గీత కార్మికులు, 41 మంది బీడీ కార్మికులు, 19 మంది బోధకాలు బాధితులు పింఛన్లు పొందుతున్నారు. ప్రతినెలా మొదటి వారంలో పింఛన్‌దారుల బ్యాంక్ ఖాతాల్లో పింఛన్ డబ్బులు తూచా తప్పకుండా పడేలా చర్యలు తీసుకున్నారు.

3,741 మందికి రైతుబంధు

ఒకప్పుడు వ్యవసాయమే దండగ అన్న ప్రభుత్వాల పాలనలో గిట్టుబాటు ధరలు లేక, చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడేవాడు. రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించి వారికి భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు, రైతు భీమా పథకాలతో ఆదుకుంటోంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 3,741 మంది రైతులకు ప్రతియేటా రూ.14.95 కోట్ల నిధులను రైతుబంధు కింద అందజేస్తున్నారు. అదేవిధంగా 831 మంది రైతులు తీసుకున్న రూ.2.45 కోట్ల రుణాలను మాఫీ చేశారు. రైతు బీమా కింద 50 కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా నగదు అందించారు.

దళితబంధుకు రూ.10 కోట్లు

దళితులు తమ కాళ్లపై నిలబడి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచింది. నియోజకవర్గంలో ఈ పథకం కింద 100 మందిని ఎంపిక చేసి రూ.10 కోట్ల నిధులు అందించగా కొందరు కార్లు, ట్రాక్టర్లు, దుకాణాలను ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారు.

వివిధ కార్పొరేషన్ల ద్వారా బ్యాంక్ రుణాలు..

- బీసీ కార్పొరేషన్ ద్వారా 2014 నుండి 2023 వరకు 155 మంది లబ్ధిదారులకు రూ.97 లక్షల సబ్సిడీ రుణాలు.
- ఎస్సీ కార్పొరేషన్ నుండి 543 మందికి రూ.11.52 కోట్ల బ్యాంక్ రుణాలు.
- ఎస్టీ కార్పొరేషన్ నుండి 33 మందికి రూ.88,36 లక్షల రుణాలు.
- మైనార్టీ కార్పొరేషన్ నుండి 176 మందికి రూ.1.64 కోట్ల రుణాలు.
- ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్ ద్వారా రూ.6 లక్షల రుణాలు అందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో 4316 మందికి కార్పొరేట్ వైద్యం

సీఎం కేసీఆర్ పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్‌స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రవేశపెట్టారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఈ పథకం కింద 4316 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.26.21 కోట్ల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే వివేకానంద్ అందజేశారు.

21,131 మంది చిన్నారులకు మధ్యాహ్న భోజనం

కుత్బుల్లాపూర్ నియోజవకర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపుగా 21,131 మంది విద్యార్థులకు ప్రతి నెలా రూ.లక్షల నిధులు వెచ్చిస్తూ మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. ఇందులో మెనూ ప్రకారం కోడిగుడ్డు, పప్పు కూర, సాంబారు, పెరుగు, సన్నబియ్యంతో భోజనం కల్పిస్తున్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా వేలాది మంది లబ్ధిపొందారు. 2014 నుండి నేటి వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 10,777 మందికి ఎమ్మెల్యే వివేకానంద్ రూ.102,54,02,477 విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. కుత్బుల్లాపూర్ మండలంలో 9743 మందికి రూ.92.20 కోట్లు, దుండిగల్ మండలంలో 693 మందికి రూ.6.93 కోట్లు, బాచుపల్లి మండలంలో 341 మందికి రూ.3.39 కోట్ల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే వివేకానంద్ అందజేశారు. ఈ నిధుల ద్వారా ఆయా నివాసాల్లో పెళ్లి కళ వెల్లివిరిసింది.



స్థానికంగానే పరిపాలన కోసం...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పరిపాలనా సౌలభ్యం కోసం 2016లో కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండలాలుగా పునర్వ్యవస్థీకరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో రంగారెడ్డి నగర్, జీడిమెట్ల, సుభానగర్, కుత్బుల్లాపూర్ డివిజన్లు, గాజులరామారం సర్కిల్ పరిధిలో జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం, గాజులరామారం డివిజన్లను ఏర్పాటు చేశారు. బాలానగర్, మేడ్చల్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ డీసీపీలు, వాటి పరిధిలో పేట్‌బషీరాబాద్, బాలానగర్ ఏసీపీ కార్యాలయాలు, దుండిగల్, పేట్‌బషీరాబాద్, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, సూరారం లా అండ్ ఆర్డర్ పీఎస్‌లతో పాటు జీడిమెట్ల, అల్వాల్ ట్రాఫిక్ పీఎస్‌లు ఏర్పాటు చేశారు.

91 చెరువులు.. రూ.75.75 కోట్లు

గతంలో ప్రజలకు, పశువులకు తాగునీటిని అందించడంతో పాటు పంటల సాగుకు ఉపయోగపడిన చెరువుల అభివృద్ధిపై గత ప్రభుత్వాలు చిన్నచూపు చూడటంతో కనుమరుగయ్యే పరిస్థితికి చేరాయి. ప్రత్యేక తెలంగాణ వచ్చాక చెరువుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టికి సారించింది. మిషన్ కాకతీయ పథకం ద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 91 చెరువులకు రూ.75.75 కోట్ల నిధులు వెచ్చించి 29 చెరువులను పూర్తిస్థాయిలో పునరుద్ధరించారు. చెరువుల్లో పూడికను తొలగించడంతో గతంలో 286.12 ఎంసీఎఫ్‌టీ ఉన్న నీటినిల్వ సామర్థ్యం ప్రస్తుతం 327.34 ఎంసీఎఫ్‌టీకి పెరిగింది. దీంతో చెరువులు ఇప్పుడు నీటితో కళకళలాడుతున్నాయి. చెరువులపై ఆధారపడి జీవనం సాగించే ముదిరాజ్ కులస్తులు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు రూ.కోట్లాది నిధుల్ని వెచ్చించి ఉచితంగా చెరువుల్లో చేప పిల్లలను వదులుతూ వారిలో భరోసా కల్పిస్తున్నారు. 2017 నుండి 2023 సంవత్సరం వరకు 29.7 లక్షల చేప పిల్లలను ఆయా చెరువుల్లో వదిలారు. అదే విధంగా 363 మంది కుటుంబాలకు గొర్రెల్ని పంపిణీ చేశారు.

బస్తీ దవాఖానాలో పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే



పేదలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

- పెద్ద ఎత్తున బస్తీ దవాఖానాల ఏర్పాటు
- అందుబాటులోకి పలు వైద్య పరీక్షలు
- టెలీ మెడిసిన్ సేవలు కూడా...

కుత్బుల్లాపూర్: బస్తీ దవాఖానాలతో నిరుపేదలకు వైద్యం అందుబాటులోకి వచ్చింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యం చేయించుకోవాలంటే పేద ప్రజలు గంటల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ నిరుపేదలకు అందుబాటులో వైద్య సేవలను తీసుకువచ్చేందుకు బస్తీ దవాఖానాకు రూప కల్పన చేశారు.

నిరుపేద ప్రజలకు అందుబాటులో వైద్యాన్ని అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ సారథ్యంలో బస్తీ దవాఖానాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ప్రతి పది వేల మంది జనాభాకు ఒక బస్తీ దవాఖానాలో వైద్యం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే వివేకానంద్ హయాంలో 16 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయగా మరో మూడు బస్తీ దవాఖానాలు ప్రారంభానికి సిద్ధం చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే వివేకానంద్ ఈ అంశాన్ని లేవనెత్తగా ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పందించి దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్‌లో కొత్తగా బస్తీ దవాఖానాను మంజూరు చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు.

పేదలకు అందుబాటులో వైద్యులు...

ప్రతి బస్తీ దవాఖానాలో ఒక వైద్యులు, ఒక స్టాఫ్ నర్స్, ఆస్పత్రికి వచ్చే ప్రజలకు రోగ నిర్ధారణ పరీక్షలు చేసేందుకు ఒక ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో ఉంటారు. ఈ బస్తీ దవాఖానాలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. ఓపీ సేవలతో పాటు రోగ నిర్ధారణ పరీక్షలు, గర్భిణులు, బాలింతలకు పరీక్షలు, టీకాలు వేయడం, కుటుంబ నియంత్రణపై కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు క్యాన్సర్, రక్తహీనత, డయాబెటీస్, బీపీ పరీక్షలు, 57 రకాల వైద్య సేవలను బస్తీ దవాఖానాల ద్వారా పేద ప్రజలకు అందుబాటులో ఉంచారు. రోగుల వ్యాధి తీవ్రతను బట్టి పీహెచ్‌సీలకు ఇతర ప్రభుత్వ దాఖానాలకు వైద్యులు రెఫర్ చేస్తారు.

- గర్భిణులకు 9 నెలల పాటు పరీక్షలు, కాల్షియం, ఐరన్ మాత్రలు ఇవ్వడం, థైరాయిడ్ సమస్యలున్న మహిళలకు సుఖ ప్రసవం అయ్యేలా సలహాలు, సూచనలు ఇస్తారు.
- రోజు బస్తీ దవాఖానాకు వచ్చే 30 మందికి ఉచితంగా షుగర్ టెస్టులు.
- ప్రతి బుధ, శనివారాల్లో చిన్నారులకు పోలియో, టీటీ, టీపీటీ టీకాలు వస్తారు.
- పలు కేంద్రాలో టెలీమెడిసిన్ సేవలు సైతం అందుబాటులో ఉన్నాయి.

నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బస్తీ దవాఖానాలు...

- గాజులరామారం డివిజన్ పరిధిలోని గాజులరామారం గ్రామం, అంబేడ్కర్‌నగర్.
- రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలో నందానగర్, రంగారెడ్డినగర్.
- చింతల్ డివిజన్ పరిధిలో భగత్‌సింగ్‌నగర్, ఎన్ఎల్‌బీ నగర్.
- సూరారం డివిజన్ పరిధిలో సూరారం శివాలయనగర్, కృష్ణానగర్ (సూరారం గ్రామం).
- సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో సుభాష్‌నగర్, అపురూపా కాలనీ.
- జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో శ్రీనివాస్‌నగర్.
- కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ద్వారకానగర్, దత్తాత్రేయనగర్.
- జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామం, కుత్బుల్లాపూర్ విలేజ్.
- నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఎన్‌టీఆర్‌నగర్, సాయినగర్.
- దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో మల్లంపేట్.
- కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉమామహేశ్వర కాలనీ.

బస్తీ దవాఖానా ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ..



పవర్ హాలీడేలకు సెలవు



ఎమ్మెల్యే వివేకానంద్ కృషి ఫలితంతోనే సాధ్యం

రూ.119.25 కోట్లతో సబ్‌స్టేషన్లు.. ట్రాన్స్‌ఫార్మర్లు

పరిశ్రమలు తిరిగి రావడంతో వేలాది మందికి ఉపాధి

కుత్బుల్లాపూర్: ఒకప్పుడు కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి.. అధికారులకు ఫోన్లు చేస్తే సమాధానాలు చెప్పని వైనం.. వేసవి కాలం వచ్చిందంటే విద్యుత్ సరఫరా సరిపోక పలు పరిశ్రమలకు పవర్ హాలీడేలు ఇచ్చేవారు. దీంతో చాలా పరిశ్రమల్లో ఉత్పత్తులు మందగించి నష్టాల్లో కూరుకుపోవడంతో కార్మిక కుటుంబాలు వీధిన పడ్డాయి. ఇదంతా ఒకప్పటి పరిస్థితి.. కానీ నేడు బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందించడంతో పరిశ్రమలు లాభాల బాటలో నడుస్తున్నాయి. గృహావసరాలకు నిరాటకంగా విద్యుత్ సరఫరా అవుతోంది. ఎమ్మెల్యే వివేకానంద్ ముందుచూపుతో పరిశ్రమలతోనే ఈ ప్రాంతాభివృద్ధి జరుగుతుందన్న విషయాన్ని గ్రహించారు. లోటల్టేజీ సమస్య, తరచూ ట్రాన్స్‌ఫార్మర్లు మొరాయించడం వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రితో చర్చలు జరిపి విద్యుత్ లైన్ల ఆధునీకరణ, నూతన టాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి రూ.119.25 కోట్ల నిధులను మంజూరు చేయించారు. దీంతో జీడిమెట్ల పారిశ్రామికవాడ నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు మరలా తిరిగి వచ్చి ఉత్పత్తులను ప్రారంభించాయి. దూలపల్లి, గాంధీనగర్, ప్రగతినగర్, జీడిమెట్ల పారిశ్రామికవాడల్లో వందలాది చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఈ పారిశ్రామికవాడలకు చుట్టు పక్కల అనేక కాలనీలు, బస్తీలు వెలిశాయి.

అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే వివేకానంద్ గళం

- దేవాలయాల భూములు అన్యాక్రాంతం కాకుండా చూడలి
- ఎస్ఆర్‌డీపీ కింద బోయిన్ పల్లి నుండి కొంపల్లి వరకు రోడ్డు విస్తరణ
- నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ నుండి జేఎన్‌టీయూ రోడ్డు వరకు ఎస్ఎన్‌డీపీ నాలాను విస్తరించాలి.
- బాచుపల్లి నుంచి భౌరంపేట్, గండిమైసమ్మ చౌరస్తా మీదుగా మేడ్చల్‌వరకు, అదేవిధంగా బహదూర్‌పల్లి చౌరస్తా నుంచి దూలపల్లి మీదుగా కొంపల్లి ఎన్‌హెచ్-44 వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు అభివృద్ధి, సదరు రోడ్డు బాధ్యతలను హెచ్ఎండీఏకు అప్పగించాలి.
- నర్సాపూర్ రాష్ట్ర రహదారి ఎన్‌హెచ్-44కు అనుసంధానంగా ఉన్న సుభాష్‌నగర్ పైపులైన్ రోడ్డును 80 ఫీట్ల మేర విస్తరించాలి.
- జీడిమెట్ల పారిశ్రామికవాడకు ఫాక్స్ సాగర్ రింగ్ రోడ్డు ఏర్పాటు..
- ఐడీపీఎల్, సూరారం, గండిమైసమ్మ చౌరస్తాలను జంక్షన్‌లుగా తీర్చిదిద్దాలి. బాచుపల్లిలో ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. మల్లంపేట్‌లో ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ ఏర్పాటు చేయాలి. సుభాష్‌నగర్ పైపులైన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు రూ.51 కోట్ల నిధులతో స్టీల్ బ్రిడ్జి నిర్మాణం.. కార్పొరేట్ సెలూన్లను ఏర్పాటును అడ్డుకోవాలని నాయీ బ్రాహ్మణులకు తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి..
- వడ్డెర కులస్తులను ఎస్సీ జాబితాలోకి మార్చాలని అసెంబ్లీలో ప్రస్తావన..
- హెచ్ఎంటీ కార్మికుల సమస్యలు, జీతాల పెంపుపై అసెంబ్లీలో చర్చ..
- కరోనా సమయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొన్న సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు రూ.2వేల చెల్లింపు, నిత్యవసరాల పంపిణీ.. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుపై ప్రస్తావన, బహదూర్‌పల్లి చౌరస్తాలోని రూ.2.40 కోట్ల నిధులతో ఏర్పాటు..
- కుత్బుల్లాపూర్ వరకు మెట్రో రైలు పొడిగింపుపై వినతి, ప్రస్తుతం నడుస్తున్న మెట్రో రైలు సమయాన్ని 12 గంటల పాటు పొడిగించాలని ప్రస్తావన..
- బొల్లారం, సుచిత్ర ప్రాంతాలకు ఎంఎంటీఎస్ రైలు మార్గాన్ని విస్తరించాలి..
- భూగర్భ డ్రైనేజీ ఔట్‌లెట్ల నిర్మాణం విషయంలో తలెత్తిన రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించాలి. సూరారంలోని సర్వే నంబరు-107లో నివసిస్తున్న పేద, మధ్య తరగతి ప్రజలకు పట్టాలు ఇచ్చి తగిన న్యాయం చేయాలి.
- మన నగరం, టౌన్‌హాల్ మీటింగ్‌లను తిరిగి కొనసాగించాలి.
- బడ్జెట్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, శివారు ప్రాంతాల్లో అభివృద్ధిపై ప్రస్తావన..
- హెచ్ఎంటీ ఖాళీ స్థలంలోని 20 ఎకరాల్లో మెడికల్ కళాశాల ఏర్పాటుపై వినతి..
- జంట సర్కిళ్లు, గాగిల్లాపూర్ ప్రాంతాల్లో అదనంగా బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాల్సిందిగా వైద్యారోగ్య మంత్రికి వినతి..
- జెడ్పీహెచ్ఎస్, మండల పాఠశాలల నిర్వహణ, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు నిధులు విడుదల చేయాలని ప్రస్తావన..

రూ.119.25 కోట్ల నిధులతో..

- రూ.25 కోట్లతో ఎనిమిది సబ్‌స్టేషన్లు
- రూ.37.61 కోట్ల నిధులతో 901 త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు
- రూ.45 లక్షలతో నూతనంగా 875 విద్యుత్ స్తంభాల ఏర్పాటు
- రూ.6.19 కోట్ల నిధులతో విద్యుత్ లైన్ల పునరుద్రణ
- రూ.51 కోట్లతో 616.14 కిలోమీటర్ల మేర ఎల్‌టీ లైన్లు
- 33 కేవీలైన్లు 47.57 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేశారు.
- రూ.25 కోట్ల నిధులతో ఎనిమిది 33 కేవీ సబ్‌స్టేషన్లు
- బాచుపల్లిలో రూ.5 కోట్ల నిధులతో రెండు సబ్‌స్టేషన్లు
- డీపోచంపల్లిలో రూ.9 కోట్లతో మూడు సబ్‌స్టేషన్లు
- ప్రగతినగర్‌లో రూ.6 కోట్ల వ్యయంతో రెండు సబ్‌స్టేషన్లు
- జగద్గిరిగుట్టలో రూ.5 కోట్లతో ఒక సబ్‌స్టేషన్
- రూ.37.61 కోట్ల నిధులతో 901 ట్రాన్స్‌ఫార్మర్లు
- బాచుపల్లిలో రూ.1389 లక్షలతో 338 ట్రాన్స్‌ఫార్మర్లు
- ఐడీఏ జీడిమెట్ల పరిధిలో రూ.1389.5 లక్షలతో 412 ట్రాన్స్‌ఫార్మర్లు
- కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో రూ.103.63 లక్షలతో 42 ట్రాన్స్‌ఫార్మర్లు
- జగద్గిరిగుట్ట పరిధిలో రూ.379.89 లక్షలతో 43 ట్రాన్స్‌ఫార్మర్లు
- కొంపల్లి మున్సిపల్ పరిధిలో రూ.338.07 లక్షల నిధులతో 44 ట్రాన్స్‌ఫార్మర్లు
- గాజులరామారం సర్కిల్‌లో రూ.161.77 లక్షలతో 22 ట్రాన్స్‌ఫార్మర్లు

వరద నీటికి చెక్

- ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ
- నాలాల అభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు
- లోతట్టు ప్రాంతాలకు తప్పిన వరద ముప్పు



వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న వివేకానంద్

కుత్బుల్లాపూర్: వర్షాకాలంలో ఏటా లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి వరదనీరు చేరేది.. దీంతో ఇళ్లల్లోని వస్తు సామాగ్రి, నిత్యావసరాలు తడిసి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇళ్లలోకి చేరిన నీటిని తోడిపోసుకోవాల్సిన పరిస్థితి ఉండేది.. వరదనీటిలోనే జనం జాగారం చేయాల్సి వచ్చేది.. పలు అపార్ట్‌మెంట్ల సెల్లార్లలో వరదనీరు చేరడంతో వాహనాలు సైతం పనికి రాకుండా పోయేవి. నిజాంపేట్ పరిధిలోని బండారి లేఅవుట్, కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సుభాష్‌నగర్, రామిరెడ్డినగర్, పేట్‌బషీరాబాద్, పాపయ్యయాదవ్‌నగర్, గంపల బస్తీ, వెన్నెలగడ్డ పరిసర ప్రాంతాల్లోని కాలనీలు, బస్తీల్లో ఏటా ఇది నిత్యకృత్యమే.. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం పరిస్థితిలో మార్పు వచ్చింది. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే వివేకానంద్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రణాళిక రూపొందించుకుని, అధికారులను సమన్వయం చేస్తూ ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చడంతో పాటు వాటర్ డ్రెయిన్‌లు, నాలాల నిర్మాణాలు పూర్తి చేయడంలో సఫలీకృతులయ్యారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురిసినా వరదనీరు సాఫీగా నాలాల గుండా వెళ్లిపోతుండటంతో ముంపు సమస్య దాదాపుగా పరిష్కారమైంది. నాలాలను ఆనుకుని సురక్షితమైన ప్రహరీల నిర్మాణం చేపట్టడంతో వరదనీరు సమీపంలోని బస్తీలు, కాలనీలను ముంచెత్తకుండా అడ్డుకట్ట వేశారు.

ప్రాంతాల వారీగా డ్రైనేజీలైన్లు.. నాలాల అభివృద్ధి..

- సుభాష్‌నగర్‌లో రూ.11 కోట్లతో నాలా పునర్నిర్మాణం చేపట్టడంతో ముంపు సమస్య తప్పింది. అదే విధంగా నాలాపై శ్లాబ్ వేయడంతో రాకపోకలకు అనువుగా మారింది..
- గతంలో నాలా ఆనుకుని ఉన్న పాంతాలు దిగువన ఉండటంతో భారీ వర్షాల పడిన ప్రతిసారీ వరదనీరు ఆయా బస్తీలు, కాలనీలను ముంచెత్తేది. ప్రస్తుతం రూ.14 కోట్ల నిధులతో కుత్బుల్లాపూర్ నుంచి ఐడీపీఎల్ వరకు ఉన్న నాలాకు ఇరువైపులా గోడలను నిర్మించడంతో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.
- నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఆచారి కుంట నుంచి బాటా జంక్షన్ వరకు రూ.80 కోట్ల ఎస్ఎన్‌డీపీ నిధులతో నాలా నిర్మాణం చేపట్టారు. దీంతో కేటీఆర్ కాలనీ, బాలాజీకాలనీ, నారాయణరెడ్డినగర్, బండారి లేఅవుట్‌తో పాటు మరో 15 కాలనీల్లో ముంపు సమస్యకు పరిష్కారం లభించింది.
- కొంపల్లి మున్సిపల్ పరిధి ఫాక్స్ సాగర్‌ను ఆనుకుని రూ.13 కోట్లతో వరదనీటి పైపులైన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే ఉమామహేశ్వర కాలనీకి ముంపు సమస్య తప్పుతుంది.
- కేఎంజీ కాలనీ, ద్వారాకనగర్, గణేశ్‌నగర్, పాపయ్యయాదవ్‌నగర్ తదితర ప్రాంతాల్లో నాలా మీదుగా వంతెనలు ఏర్పాటు చేయడంతో భారీ వర్షాలు కురిసినా ఆయా ప్రాంతాల ప్రజలు సాఫీగా రాకపోకలు సాగించేందుకు వీలు కలుగుతోంది.



ముంపు నివారణ చర్యలపై అధికారులతో మాట్లాడుతూ..

రూ. 248 కోట్లతో ఎస్‌టీపీల నిర్మాణం

- చెరువుల్లో వ్యర్థ జలాలు చేరకుండా కార్యాచరణ
- స్వచ్ఛమైన జలాలతో నింపే బృహత్తర కార్యక్రమం
- చురుగ్గా సాగుతున్న నిర్మాణ పనులు

కుత్బుల్లాపూర్ జోన్ బృందం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఒకప్పుడు స్వచ్ఛమైన జలాలు అందించడంతో పాటు పంటల సాగుకు ఉపయోగపడిన చెరువులు పరిశ్రమల నుంచి కాలుష్య జలాలు, ఇళ్ల నుంచి వెలువడే వ్యర్థ జలాలను డ్రైనేజీ పైప్ లైన్ల ద్వారా చెరువుల్లోకి కలపడంతో పూర్తిగా కలుషితమయ్యాయి.

దీంతో చెరువుల్లో గుర్రపు డెక్క విస్తరించి దోమలకు, క్రిమి కీటకాలకు ఆవాసాలుగా మారాయి. అంతే కాకుండా సమీప ప్రాంతాలు ప్రజలు చెరువుల దుర్వాసన భరించలేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో చెరువుల్లో వ్యర్థ జలాలు చేరకుండా శుద్ధీకరణ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌టీపీల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఎమ్మెల్యే వివేకానంద్ చొరవతో రూ. 248 కోట్ల నిధులతో 66 ఎంఎల్‌డీ సామర్థ్యంతో ఐదు ప్రాంతాల్లోని చెరువుల వద్ద ఎస్‌టీపీల నిర్మాణం చురుగ్గా కొనసాగుతోంది. దీంతో భవిష్యత్‌లో చెరువుల్లోకి వ్యర్థజాలాలు చేరకుండా స్వచ్ఛమైన జలాలలో కళకళలాడనున్నాయి.



ఎస్‌టీపీల నిర్మాణం.. వాటి సామర్థ్యం...

- వెన్నెలగడ్డ ఎన్నా చెరువు వద్ద రూ.20కోట్ల 46 లక్షలతో 5 ఎంఎండీల సామర్థ్యంతో ఎస్‌టీపీ ప్లాంట్.
- గాయత్రీనగర్‌లో రూ. 20 కోట్ల 52 లక్షలతో 7 ఎంఎండీల సామర్థ్యంతో ప్లాంట్.
- జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ చెరువు వద్ద రూ. 45 కోట్ల 37 లక్షల వ్యయంతో 14 ఎంఎండీల ప్లాంట్.
- శివాలయనగర్ చెరువు వద్ద రూ. 44 కోట్ల 17 లక్షల నిధులతో 14 ఎంఎండీల ఎస్‌టీపీ ప్లాంట్.
- నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో పరికి చెరువు వద్ద రూ. 83 కోట్ల 5 లక్షల నిధులతో 28 ఎంఎండీల సామర్థ్యంతో ప్లాంట్.

ఇట్లు.. మీ సేవకుడు

సొంత నిధులతో సేవా కార్యక్రమాలు | యువతకు చేయూత | ఉచితంగా ఉపాధి శిక్షణ

బహదూర్‌పల్లిలో తండ్రి జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన కేఎం పాండు మెమోరియల్ ప్రభుత్వ వొకేషనల్ కళాశాల భవనం



కుత్బుల్లాపూర్: ఎమ్మెల్యే వివేకానంద్ నలుగురికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపడుతూ తనదైన ముద్ర వేసుకున్నారు. తన తండ్రి కేఎం పాండు 78వ జయంతిని పురస్కరించుకుని రూ. కోటి సొంత నిధులతో బహదూర్ పల్లిలోని కేఎం పాండు మెమోరియల్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కాలేజీకి నూతన భవనాన్ని నిర్మించారు. మంత్రి మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే హన్మంతరావు చేతుల మీదుగా ఈ భవనాన్ని ప్రారంభించారు.

జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ హరిజనవాడలో తన సొంత నిధులతో కేఎం పాండు జ్ఞాపకార్థం రూ. 9.5లక్షలతో మాదిగ చైతన్య సంక్షేమ సంఘం భవనాన్ని నిర్మించారు. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగవకాశాలు కల్పించడానికి కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణ ఇప్పిస్తున్నారు. ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందించడంతో పాటు నిష్ణాతులైన శిక్షకుల పర్యవేక్షణలో కోచింగ్ ఇచ్చి ఎంతో మంది పోలీస్, గ్రూప్ పరీక్షల్లో రాణించి ఉద్యోగవకాశాలు పొందేలా కృషి చేశారు.

షాపూర్‌నగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో తాను నెలకొల్పిన క్వెస్ట్ సంస్థ ద్వారా రూ.8 లక్షలతో ఆస్పత్రి భవనానికి రంగులు వేయించడంతో పాటు రోగులు కుర్చునేందుకు కుర్చీలు, తాగునీటి వసతి తదితర సదుపాయాలు కల్పించారు.

- భారీ వర్షాల కారణంగా ఇళ్లు కూలిపోయిన 25 కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.
- ఆలయాలు, మజీద్‌లు, చర్చీల నిర్మాణాలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నారు.
- గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా వికలాంగులకు స్కూటీలు.. 200 మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు.
- ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచితంగా కోటింగ్ సెంటర్లు, పుస్తకాల పంపిణీ చేశారు.
- అగ్రి ప్రమాదాల బాధితులకు రూ.50వేల నుంచి రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు.
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గత తొమ్మిదేళ్లుగా తన సొంత ఖర్చులతో బస్ పాస్‌లు అందిస్తున్న ఘనత ఎమ్మెల్యే వివేకానంద్‌కే దక్కుతుంది.
- కరోనా సమయంలో పేదలకు ఆహార పొట్లాలు, నిత్యవసరాలు పంపిణీ చేశారు.



మంత్రుల సమక్షంలో చెక్కు అందజేస్తూ..



కళాశాల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

9 ఏళ్లలో గణనీయమైన అభివృద్ధి



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ప్రజల ఫిర్యాదులను తక్షణం పరిష్కరిస్తూ ముందుకు సాగే విషయంలో తాను ముందు ఉంటానని.. అక్కడ పనులు జరుగుతుంటే తనలో సంతోషం రెట్టింపు అవుతుందని.. కనీస మౌలిక వసతులు కల్పించడమే తన ఉద్దేశమని.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గడిచిన తొమ్మిది ఏళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి జాబితాలోనే అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే వివేకానంద్ 'సాక్షి'తో మాట్లాడుతూ....

– కుత్బుల్లాపూర్

- కల్యాణలక్ష్మి షాదీ ముబారక్, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు అందించే విషయంలో పారదర్శకత పాటిస్తూ ముందుకు సాగుతూ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూడడం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. పేద బడుగు వర్గాలకు ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుపరచడం గొప్ప విషయం.
- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రూ.6వేల కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. రాబోయే రోజుల్లో తప్పకుండా బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తారన్న నమ్మకం ఉంది. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్, ఎమ్మెల్యేగా నాకు తప్పకుండా అవకాశం ఇస్తారు.
- ప్రగతి యాత్రలో భాగంగా ఆయా కాలనీలు బస్తీల్లో తిరుగుతున్న సందర్భంలో ప్రజల నుంచి వచ్చే స్పందన చూస్తుంటే గతంలో గెలిచిన మెజార్టీ కంటే ఎక్కువ వస్తుందనే నమ్మకం ఉంది. ఎక్కడికి వెళ్లినా ఎంతోమంది ఆప్యాయంగా పలకరిస్తూ దీవిస్తున్నారు. వారి నమ్మకమే పెట్టుబడిగా కాలనీలు అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సైతం మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడతాం.
- ఒక ఇంట్లో ఎన్నో గొడవలు ఉంటాయి.. మా పార్టీలో సైతం అందరూ ఒక కుటుంబ సభ్యులుగా ఉంటూ వచ్చాం. కొన్ని కొన్ని సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించుకొని ముందుకు సాగుతాం. ఎన్ని గొడవలు జరిగినా ఎన్నికల సమయానికి ఒకటైపోతాం.
- పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి తప్పకుండా అవకాశాలు కల్పిస్తాం. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అధికారంలోకి వస్తాం. ఉద్యమంలో కష్టపడ్డ ఉద్యమకారులకు సముచిత గౌరవం కల్పిస్తూ ముందుకు సాగుతాం.
- దుండిగల్ ప్రాంతంలో భారీ పరిశ్రమలు రానున్నాయి. దీంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంపై ఇప్పటికే మంత్రి కేటీఆర్ స్థానిక కోటాపై హామీ ఇచ్చారు. 75 శాతం స్థానికులకే అవకాశం కల్పిస్తూ వారిని ఆర్థికంగా ఎదిగేలా ప్రయత్నం చేస్తా.
- పేద ప్రజలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నడుంబిగించారని ప్రతిపక్షాలు ఎన్ని గొడవలు చేస్తున్నా లబ్ధిదారులకు విడతల వారీగా ఇళ్లు కేటాయిస్తూ ముందుకు సాగడం హర్షించదగ్గ విషయం.
- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 14,820 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించాం. ఇప్పటికే మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కేటీఆర్ చేతుల మీదుగా 1000 మందికి ఇళ్లు కేటాయించి వారికి ఇళ్ల పట్టాలు అందజేశాం. ఈనెల 2, 3వ తేదీల్లో మరో 1000 మందికి అందజేయనున్నాం. దీంతో స్థానికులకు 2వేల ఇళ్లు ఇచ్చినట్లు అవుతుంది.



జయహో వివేకా..



ఎమ్మెల్యే వివేకానంద్‌ను మూడోసారి గెలిపించుకుంటాం

- కాలనీల ఏకగ్రీవ తీర్మానాలు
- ఎమ్మెల్యే వివేకానంద్‌కే మా మద్దతు: కాలనీల సంఘాలు

కుత్బుల్లాపూర్: ఎమ్మెల్యే వివేకానందును ముచ్చటగా మూడోసారి గెలిపిస్తామని ఇప్పటికే వివిధ కాలనీల నుంచి సంక్షేమ సంఘం నేతలు ఏకగ్రీవ తీర్మానాలు చేసి వినతి పత్రం రూపంలో బీఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద్‌కు అందజేస్తూ తమ మద్దతును ప్రకటిస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మొత్తం ఎనిమిది డివిజన్లు, రెండు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ ఉండగా గుర్తింపు పొందిన కాలనీలు అనేకం ఉన్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సర్వేలు నిర్వహించి అభ్యర్థుల ఖరారు చేసి మొదటి జాబితాలోనే ఎమ్మెల్యే వివేకానందకు టికెట్ కేటాయించడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నింపినట్లు అయింది. ఇప్పటికే ఆయా డివిజన్ల వారీగా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సుమారు 20 కాలనీల వరకు ఏకగ్రీవ తీర్మానాలు చేసి మద్దతు తెలిపారు. మరికొన్ని కాలనీలు ఇదే తరహాలో తీర్మానాలు చేసి రెడీగా ఉంచారు.

ఎమ్మెల్యేకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం..

గాజులరామారం డివిజన్ బాలయ్యనగర్ సంక్షేమ సంఘం వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే వివేకానంద్‌కు తమ పూర్తి మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. సదరు తీర్మానం పత్రానని గురువారం స్థానికంగా పర్యటించిన ఎమ్మెల్యే వివేకానంద్‌కు అందజేశారు.

ప్రజలతో మమేకమవుతూ పాదయాత్ర

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వివేకానంద్ తనకంటూ గుర్తింపు తెచ్చుకొని ముందుకు సాగుతూ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ ప్రజలకు మమేకమవుతూ పాదయాత్ర చేపట్టారు. అడుగడుగునా ప్రజల నుంచి నీరాజనాలు రావడంతో ఆ నడక ఏకంగా వంద రోజులకు పైగా కొనసాగుతూ వస్తుంది. ఎక్కడికి వెళ్లినా బిడ్డ మేమున్నాం.. అంటూ భరోసా కల్పిస్తూ సంక్షేమ సంఘాల ప్రతినిధులు అక్కున చేర్చుకుంటున్నారు. దీంతో పాదయాత్ర చేస్తూ వస్తున్న ఎమ్మెల్యే స్థానికంగా ఉన్న సమస్యలను చూసి అక్కడికక్కడే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ ప్రజలకు మరింత చేరువ అయ్యారు.





సెప్టెంబర్ 21వ తేదీన దుండిగల్‌లో 1800 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పంపిణీ చేశారు. అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వారు 500 మంది ఉండటం విశేషం. ఈ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు ఇళ్లను అందజేశారు. గతంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా కేవలం కుత్బుల్లాపూర్‌కు చెందిన 500 మందికి ఇళ్లను అందజేసినట్లు ఎమ్మెల్యే వివేకానంద్ పేర్కొన్నారు. అక్టోబర్ 27, 28వ తేదీల్లో మరోసారి కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన 1000 మందికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అందజేయనున్నట్లు తెలిపారు. దీంతో మొత్తం 2000 మందికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇచ్చినట్లు అవుతుందన్నారు. నియోజకవర్గ లబ్ధిదారుల సంఖ్య 2వేలతోనే ఆగిపోదని విడతల వారీగా ప్రజలకు ఇళ్లు ఇస్తూనే ఉంటామని తెలిపారు.

ఆయన దారి.. రహదారి

- శివారులో ట్రాఫిక్ సమస్యకు చెక్
- ఎమ్మెల్యే వివేకానంద్ కృషితో సమస్యల పరిష్కారం..



కుత్బుల్లాపూర్: ఒకప్పుడు నగర శివారు ప్రాంతాలుగా ఉన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ కార్పొరేషన్, కొంపల్లి, దుండిగల్ మున్సిపల్ ప్రాంతాలు నేడు ఎంతో పురోభివృద్ధి సాధించాయి. ఈ ప్రాంతాల్లో వివిధ పరిశ్రమలు, ఇంజినీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలు, ఇంటర్నేషనల్ స్కూళ్లు ఉండటంతో శరవేగంగా అభివృద్ధి చెందాయి. చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్తగా కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, హైరైజ్ అపార్ట్‌మెంట్లు వందల సంఖ్యలో వెలిశాయి. దీంతో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది.

అసెంబ్లీలో ప్రస్తావించి.. సమస్యలు పరిష్కరించి..

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ట్రాఫిక్ సమస్యపై ఎమ్మెల్యే వివేకానంద్ పలు సందర్భాల్లో ప్రస్తావించి శాశ్వత పరిష్కారం చూపే దిశగా చొరవ తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. మల్లంపేట్ వద్ద ఔటర్ రింగ్ ఎగ్జిట్, ఎంట్రీలను నిర్మించాల్సిందిగా కోరడంతో అందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. దీంతో మల్లంపేట్ వద్ద హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో సదరు రోడ్డు నిర్మాణ పనులు రూ. 45 కోట్లతో శరవేగంతో సాగుతున్నాయి. అదే విధంగా బాచుపల్లి చౌరస్తాలో 1.3 కిలో మీటర్ల మేర ఫ్లైఓవర్ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే మియాపూర్ నుంచి గండి మైసమ్మ వైపు రాకపోకలు సాగించే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు దాదాపుగా తొలగిపోతాయి.
- ఇప్పటికే కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి కావడంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులకు గతంలో అర్ధగంట సమయం పడితే ప్రస్తుతం ఫ్లైఓవర్ మీదుగా బాలానగర్ శోభన థియేటర్‌కు 4 నిమిషాల వ్యవధిలో చేరుకుంటున్నారు. అదే విధంగా ఎన్‌హెచ్44 మార్గంలో ఉన్న సుచిత్ర సర్కిల్, జీడిమెట్ల, పేట్‌బషీరాబాద్, కొంపల్లి ప్రాంతాల్లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను తొలగిచేందుకు ఈ మార్గంలోని పలు చోట్ల మినీ ఫ్లైఓవర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బహదూర్‌పల్లి నుంచి దూలపల్లి మీదుగా కొంపల్లి వరకు రూ.25 కోట్లతో సీసీ రోడ్డు, రూ.58 కోట్ల నిధులతో బాచుపల్లి నుంచి భౌరంపేట్ మీదుగా మల్లంపేట్ వరకు రోడ్డు పనులు చేపడుతున్నారు.

రూ. 1.62 కోట్లతో లింక్ రోడ్లు..

- ప్రగతినగర్ నుంచి ఎల్లమ్మబండ మీదుగా మహాదేవపురంలోని వెటర్నరీ దవాఖానా వరకు..
- బాచుపల్లిలోని వీఎన్ఆర్ వీజేఐటీ కళాశాల నుండి శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ వరకు..
- సుభాష్‌నగర్ రామిరెడ్డినగర్ నుంచి ఫాక్స్‌సాగర్ మీదుగా ఎన్‌హెచ్ 44వరకు.. కుత్బుల్లాపూర్ నుంచి పైప్‌లైన్ రోడ్డు మీదుగా గోదావరి హోమ్స్ వరకు
- కుత్బుల్లాపూర్ నుంచి పైప్‌లైన్ రోడ్డు మీదుగా సెయింట్ ఆంథోనీ స్కూల్, వెన్నెలగడ్డ చెరువు వరకు..
- కైసర్‌నగర్ మనుమాన్ టెంపుల్ నుండి మిథిలా నగర్, గాజులరామారం వరకు..

రూ.4 కోట్లతో వంతెనలు..

ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీతో పాదచారులకు రోడ్డు దాటాలంటేనే గగనమవుతోంది. దీంతో ఎమ్మెల్యే వివేకానంద్ ప్రత్యేక చొరవ తీసుకుని ఐడీపీఎల్ చౌరస్తాలో హెచ్ఎండీఏ నిధులతో ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి, షాపూర్‌నగర్ చౌరస్తాలో జీహెచ్ఎంసీ నిధులతో మరో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను అందుబాటులోకి తెచ్చారు. మెట్లదారితో పాటు లిఫ్ట్, ఎస్కలేటర్ సదుపాయాలను సైతం కల్పించారు.

రూ.74 కోట్లతో రోడ్లు, ఫ్లై ఓవర్లు..

- కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని బాచుపల్లి వద్ద నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ తో ప్రయాణికుల ఇబ్బందులు తీరనున్నాయి. సుమారు 1.3 కిలోమీటర్ల పొడవు 17.50 మీటర్ల వెడల్పుతో నాలుగు లైన్ల ఈ ఫ్లైఓవర్ విషయంలో ఎమ్మెల్యే వివేకానంద్ చూపిన చొరవతో మంత్రి కేటీఆర్ స్పందించారు. ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మాణానికి సుమారు 74 కోట్లు నిధులు మంజూరు చేయగా ప్రస్తుతం మొత్తం 17 స్తంభాల్లో 14 పిల్లర్ల నిర్మాణం పూర్తి చేశారు.
- హెచ్ఎంటీఏ అధికారుల పర్యవేక్షణలో బాచుపల్లి జంక్షన్ నుంచి బౌరంపేట వరకు సుమారు 6 కిలో మీటర్ల రహదారి విస్తరణ పనులు, బహదూర్ పల్లి నుంచి కొంపల్లి వరకు ఏడు కిలోమీటర్ల మేర రహదారి నాలుగు లైన్ల విస్తరణ చేపట్టనున్నారు. ఎప్పటికప్పుడు ఈ పనులను పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హెచ్ఎండీఏ కమిషనర్ అరవింద్ కుమార్ పరిశీలిస్తూ నివేదిక తయారు చేస్తున్నారు. ప్రతినిత్యం అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పనుల విషయంపై ఎప్పటికప్పుడు సమీక్షలతో పనుల్లో వేగం పెంచడంలో ఎమ్మెల్యే సఫలీకృతులయ్యారు.

జీవో 58, 59 పథకంతో పేదింటి కల సాకారం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో ఎన్నో ఏళ్లుగా పేదలు ఇళ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు ఖాళీ స్థలాల్లో గుడిసెలు నివాసం ఉంటున్నారు. వాటిపై ఎలాంటి హక్కులు, పత్రాలు లేక పోవడంతో తరచూ ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే వివేకానంద్ ఈ అంశానికన లేవనెత్తగా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందిస్తూ జీవో 58, 59 కింద పేదల స్థలాలను, ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. దీంతో కుత్బుల్లాపూర్ నియోజవకర్గ పరిధిలో జీవో 58 కింద 25,537 మందికి, జీవో 59 కింద 546 మందికి లబ్ధి చేకూరగా ఎమ్మెల్యే వివేకానంద్ నేతృత్వంలో వారికి పట్టాలు ఇవ్వడంతో పాటు రిజిస్ట్రేషన్‌లు సైతం పూర్తి చేశారు. జీవో 59 కింద దరఖాస్తు చేసుకున్న మరికొందరి ధృవపత్రాలను పరిశీలించి నామమాత్రపు రుసుం చెల్లిస్తే వారికి సైతం రిజిస్ట్రేషన్లు చేయనున్నారు.

జంక్షన్లపై ప్రత్యేక దృష్టి...

- ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన జీడిమెట్ల మీదుగా నర్సాపూర్ రాష్ట్ర రహదారి ఉండడంతో ఇటువైపుగా వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ వస్తున్నారు. దీంతో ప్రతినిత్యం జంక్షన్ల వద్ద ట్రాఫిక్ జామ్ కావడం మూలంగా సమయానికి కార్యాలయాలకు స్కూళ్లకు వెళ్లే ఆస్కారం లేకుండా పోయింది. దీంతో ఎమ్మెల్యే వివేకానంద్ ఈ విషయంపై ప్రత్యేక చొరవ తీసుకొని అసెంబ్లీ సమావేశాల్లో సైతం గలమెత్తారు. ఎట్టకేలకు 3.25 కోట్లతో ఐడీపీఎల్ జంక్షన్ అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయి. అంతేకాకుండా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా పూర్తి చేశారు.
- ఈ నేపథ్యంలో షాపూర్ నగర్ వద్ద ఉన్న మరో జంక్షన్ అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేశారు. వాటిని కూడా త్వరలోనే ప్రారంభించుకునే ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఏది ఏమైనా ఇక్కడ జంక్షన్ లో అభివృద్ధి వేగవంతం అయిందని చెప్పుకోవచ్చు. అదే ఇదే తరహాలో అయోధ్యనగర్ కృష్ణకుంజు గార్డెన్ సమీపంలో సైతం సుమారు కోటి రూపాయల వ్యయంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మూడు సైడ్‌లలో రోడ్డు పనులు పూర్తి చేశారు. ఫుట్‌పాత్ నిర్మాణం చేపట్టారు.

క్రీడాభివృద్ధికి పెద్దపీట

- ఒకప్పుడు చెత్తతో నిండిన ప్రాంతాల్లో ఇండోర్ స్టేడియాలు
- రూ. 8 కోట్లతో ఇండోర్ స్టేడియాల నిర్మాణం
- క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ క్రీడల్లో శిక్షణ

కుత్బుల్లాపూర్: నియోజకవర్గంలో క్రీడాభివృద్ధితో పాటు యువ క్రీడాకారులను రూపొందించే దిశగా వారికి ప్రత్యేక శిక్షణనిచ్చి నైపుణ్యాలను పెంపొందించే దిశగా ఎమ్మెల్యే వివేకానంద్ కృషి చేస్తున్నారు. ఒకప్పుడు క్రికెట్, ఇతర క్రీడాంశాల్లో శిక్షణ పొందేందుకు కుత్బుల్లాపూర్ ప్రాంత యువత నగరంలోని సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఎమ్మెల్యే చొరవతో నేడు స్థానికంగానే క్రీడా మైదానాలను, ఇండోర్ స్టేడియాలను అత్యాధునిక సదుపాయాలతో యువతకు అందుబాటులోకి తెచ్చారు.. గాజులరామారం డివిజన్ లాల్‌సాహెబ్ గూడలో రూ.8 కోట్ల నిధులతో చేపట్టిన క్రీడా ప్రాంగణం చివరి దశకు చేరుకుంది. ఇందులో క్రికెట్, ఫుట్‌బాల్, షటిల్, బాస్కెట్‌బాల్ కోర్టులు, రన్నింగ్‌ట్రాక్‌లు వంటివి ఒకే చోట అందుబాటులోకి తేనున్నారు.



గాజులరామారం సర్కిల్‌లో రూ. 31.39 కోట్లతో 22 పార్కులు.. దుండిగల్ మున్సిపల్ పరిధిలో రూ.96 లక్షలతో 11 పార్కులు.. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో రూ.17.52 కోట్ల నిధులతో 65 పార్కులను అభివృద్ధి పరిచారు.

- సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో గతంలో రెండెకరాల స్థలాన్ని సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి కేటాయించారు. అయితే సెప్టిక్ ట్యాంక్ అవసరం లేకపోవడంతో వృథాగా పడి ఉన్న స్థలంలో చెత్తాచెదారాలతో నిండిపోయింది. దీంతో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే వివేకానంద్ దృష్టికి తీసుకువెళ్లి ఇండోర్ స్టేడియాన్ని నిర్మించాలని కోరగా ఆయన రూ.1.52 కోట్ల నిధులను మంజూరు చేశారు. ప్రస్తుత స్టేడియం పనులు చురుగ్గా సాగుతున్నాయి. రెండు మూడు నెలల్లో క్రీడాకారులకు అందుబాటులోకి తేనున్నారు.

రూ.11.37 కోట్ల నిధులు.. 450 హెక్టార్లలో ఆక్సిజన్ పార్క్..

- గతంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్కు స్థలాలు కబ్జాలకు గురి కావడంతో పాటు ఉన్న పార్కు స్థలాల్లో చెత్తాచెదారాలు పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణాన్ని తలపించేవి. అంతే కాకుండా పార్కులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా ఉండేవి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యే వివేకానంద్ పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి ఆటవీ ప్రాంతాలను తలపించేలా పార్కుల్లో వివిధ రకాల మొక్కలను నాటించడంతో పాటు వాకింగ్ ట్రాక్‌లను అభివృద్ధి పరిచారు. దీంతో వారాంతంలో, ఉదయం, సాయంత్రం వేళల్లో పార్కులు వాకర్లు, సందర్శకులతో కళకళలాడుతున్నాయి. అంతే కాకుండా పార్కుల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసి వివిధ వ్యాయామ పరికరాలను అందుబాటులో ఉంచారు. దీంతో అన్ని వయసుల వారు ఉదయం, సాయంత్రం వ్యాయామం చేసి తమ ఆరోగ్యాలను పరిరక్షించేకునే వెసలుబాటు కలుగుతోంది. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది పార్కులను పురపాలక శాఖా మంత్రి కేటీఆర్ సహకారంలో ఎమ్మెల్యే వివేకానంద్ తీర్చిదిద్దారు. ఈ పార్కుల్లో స్వచ్ఛమైన గాలిని పీల్చుకునేందుకు వీలుగా వందలాది మొక్కలను నాటించారు. గాజులరామారంలోని ఉన్న ప్రాణవాయువు అర్బన్ ఫారెస్ట్ పార్కును 450 హెక్టార్లలో రూ.11.37 కోట్లతో అభివృద్ధి పరిచారు. ఇందులో మహాగని, ఓక్, టేకు వంటి ఎత్తైన వృక్షాలతో పాటు మామిడి, జామ, బత్తాయి, సపోటా వంటి పండ్ల మొక్కలు, వివిధ రకాల పూల మొక్కలను నాటించారు. అంతే కాకుండా సందర్శకులు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు, పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా వివిధ ఆకృతుల్లో ఆట వస్తువులతో పాటు టాయిలెట్లు, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేశారు. దీంతో సెలవు దినాలు, పండుగల సమయంలో ఆక్సిజన్ పార్క్ ప్రజలను సందడిగా మారుతోంది.
- సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో దాదాపు 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రశాంతి వనం పార్కును అభివృద్ధి పరిచారు. ఈ పార్కులో ఎత్తైన చెట్లతోపాటు సీనరీ స్పాట్‌లు ప్రకృతి ప్రేమికులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దారు. ఎస్ఆర్ నాయక్‌నగర్ చుట్టుపక్కల ఉన్న కాలనీలకు చెందిన వాకర్లతో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రశాంతి వనం పార్కు వాకర్లతో నిండిపోతోంది.
- సూరారం డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో రూ.2.30 కోట్ల నిధులను వెచ్చించి స్పోర్ట్స్ థీమ్ పార్కును అందుబాటులోకి తెచ్చారు. ఇందులో క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్, షటిల్ వంటి క్రీడలను ఒకే ప్రాంగణంలో క్రీడాకారులకు అందుబాటులో ఉంచారు.


డబుల్ బెడ్రూమ్ ఇళ్లను ప్రారంభిస్తున్న మంత్రి తలసానితో ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు


ఓ వృద్ధుడికి ఆసరా గుర్తింపు కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్



యంగ్ లీడర్ అవార్డు అందుకుంటున్న ఎమ్మెల్యే వివేకానంద్


బాచుపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట హోంమంత్రి మహమూద్ అలీ, మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీలతో ఎమ్మెల్యే వివేకానంద్

"2014వ సంవత్సరానికి ముందు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తాగునీటి కోసం ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వచ్చేంది. ఏ గల్లీలోని నల్లా వద్ద చూసినా మహిళల కొట్లాటలే కనిపించేవి. నల్లా కలెక్షన్ పొందడమే గగననంగా ఉండేది. ఒక వేళ కనెక్షన్ ఉన్నా ఎప్పుడు నీళ్లు వస్తాయో తెలియని పరిస్థితి. మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన ఘటనలు కోకొల్లలు. గతంలో 41 రిజర్వాయర్ల, 372.38 కిలోమీటర్ల మంచినీటి పైప్‌లైన్ వ్యవస్థ మాత్రమే ఉండేది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పరిస్థితిలో మార్పులు చోటు చేసుకున్నాయి."

– కుత్బుల్లాపూర్

- రూ. 503.62 కోట్లతో 22 రిజర్వాయర్లు
- నిత్యం 137.30 ఎంఎల్‌డీ తాగునీటి లభ్యత
- 472 కిలో మీటర్ల మేర తాగునీటి పైప్‌లైన్ వ్యవస్థ
- 20 కేఎల్ ఉచిత నీటి పథకంతో 46,111 కుటుంబాలకు లబ్ధి
- ఒక రూపాయికే నల్లా కనెక్షన్... 31,954 కుటుంబాలకు లబ్ధి



నీటి గోస తీర్చేసి..



సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా జలమండలి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రూ. 503.62 కోట్ల నిధులు వెచ్చించి కొత్తగా 22 రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు 472 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ వ్యవస్థను విస్తరించారు. దీంతో మొత్తం 63 రిజర్వాయర్లు, 472 కిలోమీటర్ల పైప్‌లైన్‌ల వ్యవస్థతో నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఇంటికీ తాగునీటి సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. అదే విధంగా ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వెంటనే నల్లా కనెక్షన్‌లు మంజూరు కావడంతో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు తప్పాయి.

నియోజకవర్గంలో ప్రాంతాల వారీగా తాగునీరు...

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి పరిధిలో 11.18 ఎంఎల్‌డీ, నిజాంపేట్‌లో 9.5 ఎంఎల్‌డీ, ప్రగతినగర్‌లో 9 ఎంఎల్‌డీ మొత్తం 30.3 ఎంఎల్‌డీ, దుండిగల్ మున్సిపల్ పరిధిలో 11.9 ఎంఎల్‌డీ, కొంపల్లి మున్సిపల్ పరిధిలో 3.69 ఎంఎల్‌డీ, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో 36.97 ఎంఎల్‌డీ మొత్తం82.86ఎంఎల్‌డీ తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

బిలో ప్రాపర్టీ లైన్ కుటుంబాలకు లబ్ధి...

100 గజాల లోపు ఇళ్ల నిర్మాణం ఉన్న నిరుపేద కుటుంబాలకు రూ. 1 నామ మాత్రపు రుసుంతోనే నల్లా కనెక్షన్‌ను మంజూరు చేస్తున్నారు. గతంలో ఈ అవకాశం పేద ప్రజలకు ఉండేది కాదు. వేలల్లో రుసుం చెల్లించి సంబంధిత కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. ప్రస్తుతం పేదలకు రూపాయికే నల్లా కనెక్షన్ ఇస్తుండటంతో ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా 31,954 కుటంబాలకు లబ్ధి చేకూరింది. అదే విధంగా జీహెచ్ఎంసీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 20 కేఎల్ ఉచిత నీటి సరఫరా పథకంలో భాగంగా కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో 46,111 కుటుంబాలకు తాగునీటిని అందిస్తున్నారు. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ. 49.27 కోట్ల నిధులను వెచ్చిస్తోంది.

నియోజకవర్గంలో పెరిగిన నీటి సరఫరా...

- గతంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 60.55 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తుండగా మరో 76.75 ఎంఎల్‌డీ నీటి శాతాన్ని పెంచి ప్రస్తుతం 137.30 ఎంఎల్‌డీ నీటిని అందిస్తున్నారు.
- తాగునీటి పైపులైన్లు 2014కు ముందు 372.38 కిలోమీటర్లు ఉండగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మరో 472.79 కిలోమీటర్ల మేర విస్తరించడంతో నేడు 845.17 కిలోమీటర్లకు చేరుకుంది.
- గతంలో 41 రిజర్వాయర్లు ఉండగా కొత్తగా 22 రిజర్వాయర్ల నిర్మాణంతో నేడు 63 రిజర్వాయర్లు అందుబాటులోకి వచ్చాయి.
- నల్లా కనెక్షన్‌లు గతంలో 58,862 ఉండగా, తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 41,304 కొత్త నల్లా కనెక్షన్‌లతో నేడు 1,00,166 కనెక్షన్లకు చేరుకుంది.
- తాగునీటి రిజర్వాయర్ల సామర్థ్యం గతంలో 24.35 ఎంఎల్‌డీ లు ఉండగా కొత్త రిజర్వాయర్ల నిర్మాణంతో అదనంగా 39.59 ఎంఎల్‌డీ పెరిగి మొత్తం 63.93 ఎంఎల్‌డీల సమార్థ్యానికి రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం చేరింది.
- గతంలో రూపాయి కనెక్షన్ లేకపోగా ప్రస్తుతం ఈ పథకం కింద 31,954 కుటుంబాలు లబ్ధి పొందాయి.
- అదే విధంగా 20 కేఎల్ ఉచిత నీటి సరఫరా పథకంలో 46,111 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది.

శ్మశాన వాటికల్లో అత్యాధునిక సదుపాయాలు

- వైకుంఠధామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ
- ఎమ్మెల్యే చొరవతో ప్రశాంత వాతావరణం
- భారీగా నిధుల కేటాయింపు

కుత్బుల్లాపూర్: నియోజక వర్గ పరిధిలో గతంలో శ్మశాన వాటికలు చెత్తాచెదారాలతో నిండి, అపరిశుభ్ర వాతావరణంలో దహన సంస్కారాలు చేయాలంటేనే ప్రజలు ఇబ్బందులు పడేవారు.. సదుపాయాల లేమి కొట్టొచ్చినట్లు కనిపించేది.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం వైకుంఠ ధామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే వివేకానంద్ ప్రత్యేక చొరవతో రూ. కోట్లు వెచ్చించి స్నానపు గదులు, దహన వాటికలు, వెయిటింగ్ రూం, అస్థికలు భద్రపరుచుకునే గదులు, స్మశాన వాటికల చుట్టూ ప్రహరీలు, నీటి సౌకర్యం, పార్కింగ్ వసతులు కల్పించారు. స్మశాన వాటికల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని పెంపొందించడానికి మొక్కలు నాటించి కూర్చోవడానికి వీలుగా బెంచీలను ఏర్పాటు చేశారు.

నిధుల కేటాయింపు ఇలా..

- కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో రూ.18.72 కోట్లతో 26 మహా ప్రస్థానాలను అభివృద్ధి చేశారు.
- గాజులరామారం సర్కిల్‌లో రూ.9.18 కోట్లతో 16 వైకుంఠ ధామాలు..
- దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో రూ.5.94 కోట్లతో 54 మహా ప్రస్థానాలు..
- కొంపల్లి మున్సిపల్ పరిధిలో రూ.1.40 కోట్లతో 5 వైకుంఠ ధామాలు.
- నిజాంపేట్ కార్పొరేషన్‌లో రూ.2.58 కోట్లతో మహా ప్రస్థానం ఏర్పాటు చేశారు





ఆలయాలకు విరాళాలు..

- యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయ గోపుర స్వర్ణ తాపడం పనులకు ఎమ్మెల్యే వివేకానంద్ కిలో బంగారాన్ని ఇస్తానని మొక్కు కున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మైనంపల్లి హన్మంతరావు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో శ్రీలక్ష్మి నారసింహుడికి బంగారాన్ని అందజేశారు.
- గాజులరామారంలోని శ్రీచిత్తారమ్మ ఆలయంలో తన తల్లిశ్యాలమ పాండు జ్ఞాపకార్థం రూ. 4.85 లక్షలతో షెడ్డును ఏర్పాటు చేయించారు.


బాచుపల్లి పోలీస్ స్టేషన్ ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీతో ఎమ్మెల్యే వివేకానంద్


బతుకమ్మ ఘాట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్


బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్


బతుకమ్మ ఘాట్‌లో నిర్మించిన కొలనును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే




నియోజకవర్గంలో ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్. అదే బస్సులో ప్రయాణిస్తూ టికెట్ తీసుకుంటూ..


కరోనా సమయంలో తన వంతు సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే


చేపల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చెరువులో చేపలు వదులుతూ..


బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్


బోర్‌వెల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


కరోనా సమయంలో పీపీఈ కిట్లను వైద్యులను అందజేస్తున్న ఎమ్మెల్యే


లాక్‌డౌన్ సమయంలో బస్తీల్లోకి వెళ్లి ప్రజలకు నిత్యావసరాలను అందజేయాలని సూచిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్




బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న నాయకులు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే


నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్


కరోనా సమయంలో ప్రజలకు నిత్యావసరాలను పంపిణీ చేసే ఆటోలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్


నియోజకవర్గంలోని ఓ మహిళకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే


సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే


కరోనా వ్యాక్సిన్ వేయించుకుంటున్న వ్యక్తితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే


కరోనా సమయంలో మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే వివేకానంద్

క్లుప్తంగా

మర్యాదపూర్వక కలయిక



ఎంపీ రేవంత్‌రెడ్డిని కలిసిన బీఆర్‌ఎస్ నేత జిమ్మి దేవేందర్, మైనంపల్లి హన్మంత్‌రావు

జగద్గిరిగుట్ట: ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన కొంపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నేత జిమ్మి దేవేందర్ శనివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొంపల్లిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట కలిసిన వారిలో మైనంపల్లి హన్మంత్‌రావు కూడా ఉన్నారు.

గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి



గాంధీ స్వాతంత్య్ర పోరాటంపై ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

సుభాష్‌నగర్: బ్రిటిష్ వారి చేతుల్లో బంధీగా ఉన్న భారతదేశానికి స్వాతంత్య్ర తీసుకురావడానికి మహాత్మ గాంధీ చేసిన కృషి ఎనలేనిదని నార్త్ సిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కోల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. ఈనెల 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని ముందుగానే శనివారం సూరారంలోని నార్త్ సిటీ హైస్కూల్‌లో వేడుకలు జరిపారు. అహింస, సత్యం, న్యాయం ద్వారా స్వాతంత్రం కోసం పోరాడిన విధానాన్ని విద్యార్థులు నాటక రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ వెంకటేష్ మాట్లాడుతూ... గాంధీని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు సరైన మార్గంలో నడిచి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్



విద్యార్థుల ప్రాజెక్టులను తిలకిస్తున్న తల్లిదండ్రులు

జీడిమెట్ల: అపురూపాకాలనీ టీవీఆర్ మోడల్ స్కూల్‌లో శనివారం ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా పాఠశాలలోని 5వ తరగతి విద్యార్థులు పాఠాలలోని అంశాల నమూనాలను చేసి ప్రదర్శించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు చేసి చూపించిన నీటిలో కరిగే వస్తువులు, కరగనివి, మట్టిలో ఏఏ లవణాలు ఉంటాయి అవి మొక్కల పెరుగుదలకు ఏ విధంగా ఉపయోగపడతాయి, శరీరానికి పోషకాలు, విటమిన్స్ ఎందుకు అవసరం లాంటి విషయాలను ప్రయోగాత్మకంగా చూపించారు. 5వ తరగతికి బోధించే విద్యార్థులు మాట్లాడుతూ.. ప్రయోగాత్మక బోధన ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులువుగా నేర్చుకుంటారని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాధారణ సర్వసభ్య సమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శ్రీశైలంయాదవ్

కుత్బుల్లాపూర్: కొంపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కౌన్సిల్ సభ్యులు సహకరించాలని చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ అన్నారు. శనివారం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 17వ వార్డులో ఆర్‌సీసీ పైపులైన్ పనులు, వివిధ వార్డులో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ వ్యవస్థ నిర్మాణానికి రూ.827 లక్షల నిధులు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కౌన్సిల్ సభ్యులు లేవనెత్తిన వీధి దీపాలు, తాగునీటి సరఫరా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ శ్రీహరి, వైస్‌చైర్మన్ గంగయ్యనాయక్, మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్, ఏఈ ప్రవీణ్‌కుమార్, కౌన్సిల్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అవగాహన ఒప్పందం

సాక్షి, సిటీబ్యూరో: అంతర్జాతీయ స్థాయిలో ఆరోగ్య సంరక్షణా చర్యలను అభివృద్ధి చేయడానికి నగరంలోని లైఫ్‌స్పాన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నైజీరియాకు చెందిన రైమా ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయూ) కుదుర్చుకున్నాయి. శనివారం జీడిమెట్లలోని లైఫ్‌స్పాన్ హాస్పిటల్ వేదికగా జరిగిన ఈ అవగాహన ఒప్పందంపై భారతదేశానికి నైజీరియా హై కమీషనర్ హిజ్ ఎక్సలెన్సీ అంబాసిడర్ అహ్మద్ సూలే అధ్యక్షత వహించారు. లైఫ్‌స్పాన్ చైర్మన్ డాక్టర్ నరేంద్రరామ్ మాట్లాడుతూ... ఈ ఒప్పందంతో నైజీరియాలో ఆరోగ్య సంరక్షణ లోటును పూడ్చడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ చొరవ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తాయన్నారు.

టెన్షన్.. టెన్షన్



- ఢిల్లీకి చేరిన కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితా..
- ఎమ్మెల్యే మైనంపల్లి చేరికతో.. ఆశావహుల్లో ఆందోళన
- పార్టీ బలపడుతుందని పలువురిలో ఉత్సాహం..
- మరోవైపు అసంతృప్తులు చేజారకుండా కసరత్తు
- మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇదీ

సాక్షి, మేడ్చల్ జిల్లా: హస్తినకు చేరిన తుది జాబితాలో తమ పేర్లు ఉన్నాయో.. లేదోనన్న ఉత్కంఠ కాంగ్రెస్ పార్టీ ఆశావహుల్లో తీవ్ర టెన్షన్‌కు గురిచేస్తోంది. టికెట్ పైరవీల కోసం ఆశావహులు ఎవరూ ఢిల్లీకి రావొద్దని అధిష్టానం ఇప్పటికే నాయకులకు సంకేతాలు ఇచ్చింది. సర్వే ఆధారంగానే టికెట్లను కేటాయిస్తామని, ఈసారి పైరవీలకు ఆస్కారం లేదని, గెలుపు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేసింది. చివరి ప్రయత్నంపై ఆశలు పెట్టుకున్న నేతలకు అధిష్టానం ఢిల్లీకి రావొద్దని షాక్ ఇవ్వడంతో నిరాశే మిగులుతోంది. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలోని ఆశావహుల్లో టికెట్ వస్తుందా? లేదా? అనే సందిగ్ధత తీవ్ర ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా..

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీగా టీపీసీసీ అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండటంతో.. జిల్లాపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ఫోకస్ పెడుతోంది. బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. పార్టీ శ్రేణుల్లో నూతనోత్సవాన్ని నింపుతుండగా, మల్కాజిగిరి, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ టికెట్లు ఆశిస్తున్న ఆశావహులను మాత్రం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.

తీవ్ర అసంతృప్తితో నందికంటి శ్రీధర్

సిట్టింగ్ ఎమ్మెల్యే, సీనియర్ నేత మైనంపల్లి కాంగ్రెస్‌లో చేరడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తున్నప్పటికీ, ఇక్కడి నుంచి టికెట్ ఆశిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన అనుచరులు మాత్రం మల్కాజిగిరి కాంగ్రెస్ టికెట్ నందికంటికే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం కావడంతో పార్టీకి పెద్ద తలనొప్పిగా మారిందన్న చర్చ ఆ పార్టీ వర్గాల నుంచే వ్యక్తమవుతోంది.

కాంగ్రెస్‌లోకి మైనంపల్లి

మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు బీఆర్‌ఎస్ అధిష్టానం టికెట్ ప్రకటించినప్పటికీ, కుమారుడు రోహిత్‌కు మెదక్ టికెట్ ఇవ్వలేదన్న అసంతృప్తితో రాష్ట్ర మంత్రి హరీష్‌రావుపై తీవ్ర విమర్శలు చేయటంతోపాటు రాజకీయ భవిష్యత్‌పై కార్యాచరణ ప్రకటిస్తానని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు షరతులు కూడా విధించినట్లుగా జిల్లా రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. మల్కాజిగిరి తనకు, మెదక్‌లో తనయుడు రోహిత్‌కు టికెట్ ఇవ్వాలన్న డిమాండ్‌తో పాటు జిల్లాలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో తాను సూచించిన వారికి టికెట్ ఇవ్వాలన్న అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే.. ఎమ్మెల్యే మైనంపల్లి పెట్టిన షరతుల విషయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ మేరకు స్పందిస్తుందో వేచి చూడాల్సిందేనన్న సందేహాలు కూడా రాజకీయ వర్గాల్లో లేకపోలేదు.

బుజ్జగించే ప్రయత్నం

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్‌ఎస్ నేతల రాకతో.. పార్టీలో నెలకొన్న అసంతృప్తి వాదులను బుజ్జగించేందుకు అధిష్టానం ఆదేశాల మరకు పార్టీ పెద్దలు రంగప్రవేశం చేసినట్లు తెలుస్తోంది. తాత్కాలికంగా నిరాశతో ఉన్న నాయకులను సంతృప్తి పరిచేందుకు పలు హామీలతో నచ్చజెబుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. వారికి కట్టబెట్టనున్న పదవులు, ఇతర విషయాలను పేర్కొంటూ.. బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ప్రధానంగా మల్కాజిగిరి, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి టికెట్ ఆశిస్తున్న నాయకుల్లో కొంత నైరాశ్యం కనిపిస్తుండగా, వారితో పార్టీ పెద్దలు మంతనాలు జరుపుతుండటంతో పాటు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకునే లక్ష్యాన్ని విస్మరించకూడదన్న విషయాన్ని మాత్రం నొక్కి చెబుతున్నారని స్థానిక కేడర్ పేర్కొంటోంది.

సీపీడీ నిధులపై చర్చకు సిద్ధమా?

- బీజేపీ నేత కూన శ్రీశైలంగౌడ్ సవాల్



కుత్బుల్లాపూర్: సీపీడీ నిధులపై చర్చకు సిద్ధమా? అని ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కూన శ్రీశైలంగౌడ్ సవాల్ విసిరారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీశైలంగౌడ్ మాట్లాడారు. ప్రచారం ఎక్కువ, పని తక్కువ అన్నట్లుగా ఎమ్మెల్యే వివేకానంద్ వ్యవహరిస్తున్నారని, 2021-22 సంవత్సరానికి గాను రూ.2.50 కోట్ల సీడీపీ నిధులను ఉపయోగించకుండా వృథా చేశారన్నారు. కేటాయించిన రూ.1.80 నిధులకు ఇప్పటి వరకు పనులు జరగలేదని ఆరోపించారు. అందులో కుత్బుల్లాపూర్ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో అదనపు గదుల నిర్మాణానికి రూ.1 కోటి, సూరారం విలేజ్, సూరారం కాలనీల ప్రభుత్వ పాఠశాలకు రూ. 40 లక్షల చొప్పున కేటాయించినా ఇంత వరకు పనులు జరగలేదన్నారు. ప్రసూన నగర్, సూరారం రాజీవ్ గృహకల్ప, జయదీప కాలనీ, ఎస్సార్ నాయక్‌నగర్‌లలో పలు అభివృద్ధి పనులకు రూ.34 లక్షల కేటాయించినా ఇప్పటి వరకు అభివృద్ధి జరగలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎమ్మెల్యే కొత్త నాటకానికి తెర లేపాడని, టెండర్ ప్రక్రియ పూర్తికాక ముందే పనులకు శంకుస్థాపనలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. 2020 నవంబర్‌లో సూరారం విలేజ్‌లో రూ.1.65 కోట్లతో చేపట్టిన డ్రైన్ బాక్స్ పనులు ఇప్పటికీ పూర్తికాలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే సీడీపీ నిధులపై, వర్క్ ఆర్డర్లు రాని పనులకు శంకుస్థాపనపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే దొంగనాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రగతి యాత్ర కాదు, అది దొంగ యాత్ర అని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

చిల్డ్రన్స్‌పార్కు స్థలాన్ని కబ్జా నుంచి కాపాడాలి



హెచ్‌ఏఎల్ కార్తీకేయనగర్‌లో పార్కు స్థలంలో నిర్మించిన గోడను పరిశీలిస్తున్న మల్లారెడ్డి

సుబాష్‌నగర్: దుండిగల్ మున్సిపల్ బహదూర్‌పల్లిలోని హెచ్‌ఏఎల్ కార్తికేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ సర్వే నం.133-134 పార్క్‌లో రూ.3 కోట్ల విలువ చేసే చిల్డ్రన్స్‌పార్కు స్థలాన్ని కబ్జా బారి నుంచి కాపాడాలని శనివారం బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్యామ్‌రావుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, దుండిగల్ మున్సిపల్ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... చిన్నపిల్లల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పార్కును రాత్రికి రాత్రే బీఆర్‌ఎస్ కబ్జా చేశాడన్నారు. పార్కు స్థలం చుట్టూ గోడలు నిర్మించారని ఆరోపించారు. వెంటనే సదరు నిర్మాణాలను కూల్చివేసి క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు, శ్రీనివాస్, కాలనీసభ్యులు శశికుమార్, సత్యనారాయణ, ప్రభాకర్ రావు, ఉష, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

‘ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించడం సమంజసం కాదు’



కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న ఎరుకల సంఘం నాయకులు

రంగారెడ్డినగర్: గవర్నర్ కోటాలో కుర్రా సత్యనారాయణ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించడం సమంజసం కాదని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు అన్నారు. శనివారం ఎరుకల సంఘం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ... సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, ఆదివాసీ ఎరుకల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సత్యనారాయణ రాజకీయ నేతగా అనేక సేవలు అందించారన్నారు. ఎరుకల మనోభావాలను దెబ్బతీసేలా రాష్ట్ర గవర్నర్ తమిళసై వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గవర్నర్ పునరాలోచించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు కుతాడి రవికుమార్, కూరాకుల శ్యామల, కేంసారం నాగులు, శ్రీరామానంద్, అంగడి నారాయణ, రస్తాపురం సత్యనారాయణ, బిజిలి ఎల్లేష్, కూరాకుల రాము, కూరాకుల కుమార్, కుంభ అశోక్, కుంభ విజయ్, కావడి రవి, దేవరాయకుమార్, బాణం కృష్ణ, కూరాకుల లీల, పాలకొండ తిరుపతమ్మ, సుజాత, పాలకొండ సమ్మక్క తదితరులు ఉన్నారు.

అధిష్టానం నిర్ణయమే ఫైనల్!

టీపీసీసీ ప్రతినిధి కొలను హనుమంత్‌రెడ్డి



కుత్బుల్లాపూర్: కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ అభ్యర్థి విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని, పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చిన పని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని టీపీసీసీ ప్రతినిధి కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుంచి టికెట్ ఆశిస్తున్న ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపడుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాడు. గణేష్ ఉత్సవాల్లో చురుగ్గా పాల్గొని అనేక పూజా కార్యక్రమాలు చేశారు.. పార్టీ పరిస్థితిపై ఆయన ‘సాక్షి’తో మాట్లాడుతూ...రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే బలమైన నాయకత్వంతో పాటు సర్వేలు ఎంతో ఉపయోగపడతాయని, ఈ నేపథ్యంలో అనేక సర్వేలు చేసిన కాంగ్రెస్ అధిష్టానం అధికార బీఆర్‌ఎస్ పార్టీతో పాటు బీజేపీని ఢీకొట్టే నాయకుని కోసం ఎదురుచూస్తోందన్నారు. గతంలో పలు ఎన్నికలను ప్రత్యక్షంగా ఎదుర్కొన్నానని, తప్పకుండా పార్టీ దీన్ని పరిగణలోకి తీసుకొని నాకు అవకాశం ఇస్తుందని ఆశిస్తున్నట్లు హనుమంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొంతమంది పార్టీ ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరిస్తూ ప్రచారం చేస్తున్నారని, ఈ విషయాన్ని అధిష్టానం గమనిస్తుందని తప్పకుండా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం తీసుకున్న ఆరు అంశాలపై ఇప్పటికే కార్యకర్తలతో చర్చించి ప్రజల్లోకి తీసుకువెళ్లేలా ప్రయత్నం చేస్తున్నానని, తప్పకుండా ఈ పథకాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని, ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఆయా కాలనీలు, బస్తీలు, గేటెడ్ కమ్యూనిటీ ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తుంటే ఈ పథకాలపై సంతోషం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. తప్పకుండా కుత్బుల్లాపూర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి

నిజాంపేట్: రోడ్ల నిర్వహణ, మరమ్మతుల విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారుల వైఖరితో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ అన్నారు. శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో రోడ్ల పరిస్థితిని నిరసిస్తూ ప్రగతినగర్‌లోని మూడు కోతుల బొమ్మలకు బీజేపీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు డివిజన్ల పరిధిలోని కాలనీలు, బస్తీల్లో రోడ్లు మరమ్మతులకు రూ.5 కోట్ల నిధులు కేటాయించినా రోడ్లపై మాత్రం గుంతల అలాగే దర్శనమిస్తున్నాయని ఆరోపించారు. నిజాంపేట్‌ను మోడల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామని ప్రగల్భాలు పలికే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ముందు రోడ్లను బాగు చేయాలని హితవు పలికారు. జేఎన్‌టీయూ నుంచి గ్రీన్ బావర్చి, కోకో కోల సర్కిల్, నిజాంపేట క్రాస్ రోడ్ నుంచి బాచుపల్లి మెయిన్ రోడ్డు వరకు అధ్వానంగా మారిన రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలన్నారు. లేని పక్షంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర జాయింట్ కన్వీనర్ దాసి నాగరాజు, పార్లమెంట్ కో.కన్వీనర్ డాక్టర్ రాజు, మేడ్చల్ జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, సెక్రటరీ శేషారావు, అధికార ప్రతినిధి కౌశిక్ నాయుడు, కార్యవర్గ సభ్యుడు సతీష్ కృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాము, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మాధవరావు, బీజేవైఎం ఉపాధ్యక్షుడు కృష్టారెడ్డి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు రమేష్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రగతినగర్‌లో మూడు కోతల విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నేటి నుంచి అర్చకులకు శిక్షణ

కుత్బుల్లాపూర్: జంట సర్కిళ్ల పరిధిలోని ధూపదీప నైవేద్య పథకం కింద ఎంపికైన అర్చకులకు ఈనెల 1 నుంచి 3వ తేదీ వరకు నగరంలోని తుల్జాభవన్ ధర్మశాలలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు దూపదీప నైవేద్య అర్చక సంఘం జీహెచ్‌ఎంసీ అధ్యక్షుడు శ్రీరంగం గోపీకృష్ణమాచార్యులు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పాంచరాత్ర, వేదిక, స్మర్త, వైఖానస, శైవ, వీరశైవ, గ్రామ దేవత ఆగమంలో నిష్ణాతులైన పండితులు శిక్షణ ఇస్తారని, అర్చకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

రాష్ట్రపతి భవన్ సందర్శన



రాష్ట్రపతి భవన్‌లో బచ్‌పన్ స్కూల్ విద్యార్థులు

కుత్బుల్లాపూర్: చింతల్ వెంకటేశ్వరనగర్‌లోని బచ్‌పన్ స్కూల్ విద్యార్థులు శనివారం బొల్లారంలోని రాష్ట్రపతి భవన్‌ను సందర్శించారు. పాఠశాల డైరెక్టర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో 5, 6, 7వ తరగతుల విద్యార్థులు రాష్ట్రపతి భవన్‌లో క్షేత్రస్థాయి పర్యటన చేసి ఆవరణలోని ఆర్ట్ గాలరీలో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతుల చిత్రపటాలు, భారత జాతీయ చిహ్నమైన మూడు సింహాల విగ్రహం, ఔషదాల తయారీలో వాడే మొక్కలను సందర్శించారు.

కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి



దుండిగల్: ఇటీవలే మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్‌రావుతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, దూలపల్లి పీఏసీఎస్ చైర్మన్ గరిశే నరేందర్‌రాజు, కొంపల్లి సింగిల్ విండో మాజీ డైరెక్టర్ జెమ్మి దేవేందర్, డిపోచంపల్లి మాజీ సర్పంచ్ యాదగిరి ముదిరాజ్‌లు శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు సదానందం, కొంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, భౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి తదితరులు ఉన్నారు.

స్వచ్ఛత హీ సేవా

దుండిగల్: స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. శనివారం భౌరంపేట్ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేసి చెత్తాచెదారాలను తొలగించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే అంటు వ్యాధులు ప్రబలవని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే మంచి మార్కులు సాధించగలరని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి, యేసయ్య, బీఆర్‌ఎస్ నాయకులు ప్రదీప్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నాగరాజు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వివేకానంద్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్

కుత్బుల్లాపూర్: హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శనివారం జీహెచ్‌ఎంసీ, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఐడీపీఎల్ చౌరస్తా నుండి సూరారం వరకు నిర్వహించిన హరితహారం, 5కే రన్ కార్యక్రమానికి జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, ఎమ్మెల్యే వివేకానంద్, జోనల్ కమిషనర్ మమతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రన్ అనంతరం హార్టికల్చర్ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ ప్రధాన రహదారిలోని డివైడర్ల మధ్య మొక్కలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జోనల్ పరిధిలోని ఉప కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

కాలనీ, బస్తీల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నాం



నిజాంపేట్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వివేకానంద్, మేయర్ నీలారెడ్డి

కుత్బుల్లాపూర్: పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనిస్తోందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని 2, 3, 4, 6, 22, 23, 24 డివిజన్ల పరిధిలో రూ.7 కోట్ల 6 లక్షల పలు అభివృది కార్యక్రమాలకు మేయర్ నీలారెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, కమిషనర్ రామకృష్ణారావులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ... పురపాలక మంత్రి కేటీఆర్ సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రతి కాలనీ, బస్తీలో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీరాములు, వెంకట రామయ్య, వాణీ, పైడి మాధవి, సుజాత, లక్ష్మి కుమారి, శ్రీనివాస్ యాదవ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట



నిజాంపేట్‌లో బంజారా సేవాలాల్ కమిటీహాల్ శంకుస్థాపనలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

కుత్బుల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అన్నారు. శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి డబుల్‌బెడ్‌రూమ్ గృహ సముదాయం సమీపంలో నిర్మించనున్న బంజారా సేవాలాల్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, బంజారా సేవాలాల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి



ప్రమాదంలో గాయపడిన వేణుగోపాల్.. సమీపంలో పైకి తేలిన ఇనుప రాడ్లు.. సర్కిల్‌లో..



వేణుగోపాల్ ఫైల్..

నిజాంపేట్: బ్రిడ్జి నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఓ వ్యక్తి ప్రాణాలను బలిగొన్న ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా కొత్తగడికి చెందిన వేణుగోపాల్ సూరారంలోని మల్లారెడ్డి హాస్పిటల్‌లో బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం మియాపూర్ నుంచి బాచుపల్లి మీదుగా సూరారంలోని ఆస్పత్రికి వేణుగోపాల్ బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో బాచుపల్లి సిగ్నల్ సమీపంలో బ్రిడ్జి పనుల నేపథ్యంలో రోడ్డంతా కంకర తేలడంతో పాటు ఇనుప రాడ్లు పైకి తేలాయి. ఈ విషయాన్ని గమనించని వేణుగోపాల్ ఇనుప రాడ్లను ఢీకొటి రోడ్డుపై పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతన్ని సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే ప్రాణం తీసింది: కుటుంబసభ్యులు

బాచుపల్లి చౌరస్తా సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో కాంట్రాక్టర్ ఎటువంటి హెచ్చరిక బోర్డులు చేయకపోవడంతో వేణుగోపాల్ ప్రమాదంలో మృత్యువాత పడ్డాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అటు అధికారులు, ఇటు కాంట్రాక్టర్ రోడ్డుపైకి తేలిన ఇనుప రాడ్ల విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకోలేదన్నారు. ముందు ప్రమాదాలు చోటు చేసుకోకుండా కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.